గౌరవనీయ న్యాయమూర్తి శ్రీ ఉజ్జల్ భూయన్

సి.ఆర్.పి.నెంబరు.1168/2021

**ఉత్తర్వు:**

ఇరుపక్షాల విద్యావంతులైన న్యాయవాదుల వాదనలను విన్నాము.

2 భారత రాజ్యాంగంలోని 227వ ఆర్టికల్ కింద పిటిషనర్లు ఈ సివిల్ రివిజన్ పిటిషన్ దాఖలు చేయడం ద్వారా 28-07-2001న హైదరాబాదులోని తెలంగాణ స్టేట్ వక్ఫ్ ట్రిబ్యునల్ ఐ.ఏ.నెంబరు.345/2021 (ఓ.యస్.నెంబరు. 63/2021)లో జారీ చేసిన ఉత్తర్వులను రద్దు చేయాలని కోరుతున్నారు.

3 పిటిషనర్లు హైదరాబాదులోని వక్ఫ్ ట్రిబ్యునల్ (ఇందులో ఇక మీదట క్లుప్తంగా 'ట్రిబ్యునల్')లో ప్రతివాది వాదిగా దాఖలు చేసిన ఓ.యస్.నెంబరు.63/2021లో ప్రతివాదులు.

4 వెల్లడించిన వివరాల ప్రకారం, సదరు వ్యాజ్యాన్ని వాది ట్రిబ్యునల్ ముందు ప్రతివాదులకు వ్యతిరేకంగా డిక్రీ కోరుతూ దాఖలు చేశాడు. వాది మరియు ఇతర ముసల్లీలను (నమాజు చేయు వ్యక్తులు) షెడ్యూలు మసీదు అనగా బంజారాహిల్స్ రోడ్డు నెంబరు.9లోని మునిసిపల్ నెంబరు.8-2-584/1 నుంచి 3 మరియు 8-2-584/7 బి నుంచి 11బి గల మోహమూద్ హబీబ్ అపార్ట్మెంట్స్ పేరు గల భవన సముదాయంలోని గ్రౌండ్ ఫ్లోర్ లో ఉన్న మోహమూద్ హబీబ్ మసీదు మరియు ఇస్లామిక్ సెంటర్ ను సందర్శించనీయకుండా ప్రతివాదులు నిరంతరం జోక్యం చేసుకోవడాన్ని ఇంకా అడ్డంకులు సృష్టించకుండా నిరోధిస్తూ ఆదేశాలివ్వలని కోరుతూ వ్యాజ్యాన్ని దాఖలు చేయడం జరిగింది.

5 వాది కథనం ప్రకారం అతను హైదరాబాదులోని బంజారాహిల్స్ రోడ్డు నెంబరు.3 వద్ద నివాస ముంటున్నాడు మరియు షెడ్యూల్ మసీదులో నిత్యం నమాజు ఆచరించే ముసల్లి (నమాజు చేయు వ్యక్తి)గత పదమూడు ఏళ్లుగా అతనక్కడ నమాజులు చేస్తున్నాడు. పదమూడు సంవత్సరాల క్రితం మహమూద్ హబీబ్ అపార్ట్ మెంట్స్ పేరు గల భవన సముదాయంలోని స్థానిక నివాసితులు నమాజులు చేసుకునేందుకు వీలుగా అపార్ట్ మెంట్స్ అధినేత (డెవలపర్) షెడ్యూల్ మసీదును స్థాపించాడు.

6 షెడ్యూల్ మసీదులో దార్మిక మరియు ఇతర సదాచార కార్యక్రమాలను నిత్యం నిర్వర్తించేందుకు ఇమామ్ మరియు పేషీమమ్ (మహమ్మదీయుల పురోహితులు) ఉన్నారు. షెడ్యూల్ మసీదు వక్ఫ్ చట్టం (ఇందులో ఇకమీదట క్లుప్తంగా 'చట్టం') 1995లోని సెక్షన్ 3 (ఆర్)లోని నిర్వచనం ప్రకారం ఉపయోక్త వక్ఫ్ గా పేర్కొనబడింది.

7 ఇటీవల వాది మరియు ఇతర ముసల్లీలు షెడ్యూలు మసీదులోని ఉచిత ప్రవేశ హక్కు మరియు నిష్క్రమణలకు ప్రతివాదులు అడ్డు తగులుతూ ఆటంకాలు సృష్టించ సాగారు. కాంట్రాక్టు ఒప్పందం విషయంలో ప్రతివాదులు, డెవలపర్ మధ్య వివాదం ఉండడంతో దాన్ని అవకాశంగా మలచుకుని ప్రతివాదులు ఈ వైఖరిని ఎంచుకున్నారని తెలుస్తోంది. ఇటువంటి వివాదాలను సాకుగా తీసుకుంటూ, ఇతర ముసల్లిలను షెడ్యూల్ మసీదుకు వెళ్లకుండా ప్రతివాదులు చట్టవిరుద్ధంగా అడ్డుకుంటున్నారు.

8 24-06-2011న వాది బంజారా హిల్స్ పోలీసు స్టేషన్ వెళ్లి స్థానిక పోలీసుల్ని కలిశాడు. కానీ విషయం సున్నితమైనది మరియు స్వభావ రీత్యా సివిల్ కు చెందిందన్న కారణంగా వాది ప్రతివాదులకు వ్యతిరేకంగా దాఖలు చేసే ఎలాంటి ప్రధమ సమాచారాన్ని

పోలీసులు స్వీకరించడానికి ఇష్టపడలేదు.

9 అటువంటి పరిస్థితులలో, వాది చట్టంలోని సెక్షన్ 83(1) కింద పైన పేర్కొన్న విధంగా పరిహారం కోరుతూ ట్రిబ్యునల్ ముందు సంబంధిత వ్యాజ్యం దాఖలు చేశాడు.

10 ప్రతివాదులు ఓ.యస్. నెంబరు.63/2021 వ్యాజ్యం తిరస్కరించాల్సిందిగా అభ్యర్థిస్తూ వ్యవహార స్మృతి (సిపిసి) లోని ఆర్డర్ VIII రూల్ 11(ఎ) మరియు (డి) కింద పిటిషన్ దాఖలు చేశారు. ఆ పిటిషన్ ఐ.ఏ.345/2021గా నంబరయింది. ప్రతివాదులు వివరించిన ప్రకారం ప్రసక్తిలో ఉన్న ఆస్తి పూర్తిగా ప్రైవేట్ ఆస్తి. అది వక్ఫ్ ఆస్తి కాదు. అదికారిక గెజెట్ లో వక్ఫ్ ఆస్తిగా పేర్కొనబడలేదు. చట్టంలోని సెక్షన్-4 ప్రకారం ఎటువంటి ప్రాధమిక సర్వే నిర్వహించబడలేదు. ఫలితంగా చట్టంలోని సెక్షన్-5లో నిర్దేశించిన ప్రకారం షెడ్యూల్ ఆస్తి వక్ఫ్ ఆస్తిగా ప్రచురించ బడలేదు. సెక్షన్-5 జాబితాలో ఏదైనా నిర్ధిష్ట ఆస్తి చేర్చక పోయినట్లయితే, నష్టపడ్డ వ్యక్తి ఎవరైనా జాబితాలో చేర్చటం చేర్చకపోవటం అనే విషయ0పై నిర్ణయం కోసం ట్రిబ్యునల్ ముందు వ్యాజ్యం దాఖలు చేయవచ్చు.అయితే అటువంటి వ్యాజ్యం దాఖలు చేయడానికి నిర్ధిష్ట గడువు ఒక సంవత్సరం మరియు ఆ గడువు ఎప్పుడో ముగిసి పోయింది. షెడ్యూల్ ఆస్తిని వక్ఫ్ ఆస్తిగా రిజిస్టర్ చేయడానికి వాది గాని మరియేతర వ్యక్తి గాని ఎటువంటి దరఖాస్తు దాఖలు చేయలేదు. అందువల్ల వ్యాజ్యం స్వీకరించడానికి ట్రిబ్యునల్ కు అధికారం లేదని వివరించారు.ఈ సందర్భంలో మదనూరి శ్రీ రామ చంద్రమూర్తి వర్సెస్ సయ్యద్ జలాల్ (2017)13 యస్.సి.సి. 174 కేసులో సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును పేర్కొన్నారు. హైదరాబాద్ మహానగర పాలక సంస్థ (జీ.హెచ్.ఎం.సి) ఇచ్చిన భవన అనుమతి పత్రంలో మసీదు నిర్మాణం కొంత భాగంలో చేపట్టేందుకు ఎటువంటి నిబంధన పేర్కొనలేదు. అందువల్ల, మసీదు నిర్మాణం చట్ట విరుద్ధమైనది. అది

తెలంగాణ అపార్ట్ మెంట్ లు (నిర్మాణం మరియు యజమాన్యపు అభివృద్ధి) చట్టం 1987 లోని సెక్షన్ 2(డి) మరియు సెక్షన్ 24లకు ఉల్లంఘిచడమే.మసీదును మూసివేయాలని ప్రతివాదులు మునిసిపల్ కమిషనర్ను ఆశ్రయించారు, కానీ ఎటువంటి విజయం సాధించలేదు.

11 షెడ్యూలు ఆస్తి 'ఉపయోక్త వక్ఫ్' క్లెయిమ్ మేరకు, వాదనలను వినిపిస్తూ మహమ్మదీయ ధర్మశాస్త్రం ప్రకారం ఏదైనా ఆస్తి 'ఉపయోక్త వక్ఫ్' ఆస్తిగా పరిగణించ బడాలంటే అది అనాది కాలం నుంచి 'ఉపయోక్త వక్ఫ్' ఆస్తిగా నిర్దేశించబడిన ప్రయోజనకరము మరియు ఉపయుక్తమైన ప్రమాణాలను నెరవేర్చబడి ఉండాలి. అయితే 13 సంవత్సరాల కాలం అనాది కాలమని అన్వాయించడానికి లేదు.

12 ఆ కారణంగా, ప్రతివాదులు వ్యవహార స్మృతి (సిపిసి) లోని ఆర్డర్ VII, రూల్ 11(ఎ) మరియు (డి) కింద వ్యాజ్యం తిరస్కరించాలని కోరారు.

13 ప్రతివాదులు దాఖలు చేసిన మధ్యకాలీన దరఖాస్తులో వాది కౌంటర్ అఫిడవిట్టు (ఎదురు ప్రమాణ పత్రం) దాఖలు చేశాడు.వాది వాదనలను వినిపిస్తూ వ్యవహార స్మృతి (సిపిసి) లోని ఆర్డర్ VII రూల్ 11 (ఎ) మరియు (డి) అస్సలు వర్తించదని, వ్యాజ్యం దాఖలు చేయడానికి నిర్ధిష్టోప వ్యాజ్య కారణం వ్యాజ్యంలో వెల్లడించడం జరిగిందని మరియు ఆ విధంగా దాఖలు చేయబడిన వ్యాజ్యం చట్టం ప్రకారం ఏ విధం గానూ నిరోధించబడే ప్రసక్తే లేదని కోర్టుకు విన్నవించాడు.షెడ్యూల్ ఆస్తి 13 ఏళ్ల క్రితం స్థాపించబడిన ఒక మసీదు అక్కడ వాది మరియు ఇతర ముసల్లీలు నియమానుసారం రోజు అయిదు పూటలా నమాజులు ఆచరిస్తారు. వాది వాదనలను కొనసాగిస్తూ షెడ్యూల్ ఆస్తి ' ఉపయోక్త వక్ఫ్'

అయినప్పుడు చట్టంలోని సెక్షన్ 5 ప్రకారం సదరు ఆస్తిని గెజిట్లో ప్రకటించాల్సిన అవసరం లేదని నివేదించారు. మదనూరి శ్రీరామ చంద్రమూర్తి (పైన ఉటంకించబడింది) కేసులో సుప్రీం కోర్టు వెలువరించిన తీర్పును ప్రస్తావిస్తూ, ఆ తీర్పు ప్రస్తుత కేసుకు అన్వయించడానికి లేదని ఎందుకంటే అది ' ఉపయోక్త వక్ఫ్' భావన ఆధారంగా వ్యవహరించలేదని, అధిగాక సదరు తీర్పు ఆస్తిని గెజిట్ నోటిఫికేషనులో చేర్చబడని అంశానికి సంబంధించినదని విన్నవించారు. వాది వాదనలను కొనసాగిస్తూ **సయ్యద్ అలీ వర్సెస్ ఆంధ్రప్రదేశ్ వక్ఫ్ బోర్డు హైదరబాద్ (1998) 2 యస్.సి.సి. 642** కేసులో సుప్రీం కోర్టు వెలువరించిన తీర్పును ఆధారంగా మలుచుకుని ఆస్తిని ఒకసారివక్ఫ్ ఆస్తి గానే మిగిలిపోతుందని నివేదించారు.

14 వాది వాదనలను కొనసాగిస్తూ 24-06-2021న హైదరబాద్ మహానగర పాలక సంస్థ (జీహెచ్ఎంసి) కమిషనర్ షెడ్యూల్ మసీదు బిల్డింగ్ ప్లాన్ కు విరుద్ధంగా నిర్మించలేదని మరియు జోనల్ నిబంధనాలేవీ ఉల్లంఘించ బడలేదని పేర్కొంటూ సవిస్తరమైన ఉత్తర్వులు వెలువరించడం జరిగిందని నివేదించారు.

15 ఈ పరిస్థితులలో ప్రతివాదులు దాఖలు చేసిన మధ్యకాలిక దరఖాస్తును కొట్టి వేయాల్సిందిగా వాది అభ్యర్థించాడు.

16 వాదనలు పరిసమాప్తి కాగానే వ్యాజ్య కారణం వ్యాజంలో స్పష్టంగా పేర్కొనడం జరిగిందని, అది చట్టరీత్యా చెల్లుబాటు కాకపోవడమంటూ లేదని, అందువల్ల వ్యాజ్యం తిరస్కరించేందుకు తగిన కారణాలు లేవని నిర్ణాయిస్తూ ట్రిబ్యునల్ 28-07-2021న ప్రతివాదులు దాఖలు చేసిన మధ్యకాలీక దరఖాస్తును కొట్టివేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

17 దీన్నే సవాల్ చేస్తూ ప్రస్తుత రివిజన్ పిటిషన్ దాఖలైంది.

18 పిటిషనర్ల (ప్రతివాదులు) తరపున విద్యావంతుడైన న్యాయవాది వ్యాజ్యం తిరస్కరించాల్సిందిగా అభ్యర్థిస్తూ ప్రతివాదులు దాఖలు చేసిన మధ్యకాలీన దరఖాస్తును తిరస్కరించి ట్రిబ్యునల్ స్పష్టమైన తప్పిదం చేసిందని నివేదించారు. న్యాయవాది వాదనలను వినిపిస్తూ షెడ్యూల్ ఆస్తి 'ఉపయోక్త వక్ఫ్' ఆస్తిగా క్లెయిమ్ చేసినప్పటికీ అది చట్టంలోని సెక్షన్లు 4 మరియు 5 ప్రకారం అధికారిక గెజెట్ లో నోటిఫై కావాల్సి ఉంటుందని నివేదించారు. షెడ్యూల్ ఆస్తి గనక ఆ విధంగా నోటిఫై కాని పక్షంలో అది వక్ఫ్ ఆస్తిగా పరిగణించబడదు.ఈ సందర్భంలో మదనూరి శ్రీరామ చంద్రమూర్తి (పైన ఉటంకించబడింది) కేసులో సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును ఉదహరించారు.న్యాయవాది ఇంకా వాదనలను వినిపిస్తూ ట్రిబ్యునల్ ఆమోదించిన వాది వద్నల ప్రకారం కూడా షెడ్యూల్ ఆస్తి గత 13 ఏళ్లుగా మసీదు గానే ఉపయోగించబడుతోంది మరియు ఆ కారణంగా అది 'ఉపయోక్త వక్ఫ్' గా పరిగణించబడుతోంది. మహమ్మదీయ **ధర్మశాస్త్రం ప్రకారం 'ఉపయోక్త వక్ఫ్' ఆస్తిగా** పరిగణించబడాలంటే అది అనాది నుంచి ప్రయోజకరమైన రీతిలో ఉపయుక్తంగా ఉండాలి.మరో ముక్కలో చెప్పాలంటే, మహమ్మదీయ ధర్మశాస్త్రంలో చెప్పబడిన దేమిటంటే ఆస్తి 'ఉపయోక్త వక్ఫ్' ఆస్తిగా పరిగణింపబడాలంటే అది కేవలం ఉపయుక్తమైనదని చెప్పడానికి లేదు, అది అనాదిగా ఆ విధంగా ఉపయుక్తమైనదై ఉండాలి. కేవలం ఈ కారణం మీదే వ్యాజ్యం తిరస్కరించబడి ఉండాల్సింది.చట్టంలోని సెక్షన్ అను ప్రస్తావిస్తూ న్యాయవాది ట్రిబ్యునల్ లో ఫలానా ఆస్తి వక్ఫ్ ఆస్తియా కాదా అన్న విషయంతోపాటుగా వక్ఫ్ ఆస్తికి చెందిన వివాదాలకి సంబంధించిన వ్యాజ్యం సంవత్సరంలో గా దాఖలు చేయాలి అని నివేదించారు.2021 లో వేయబడిన ప్రస్తుత వ్యాజ్యానికి ఆ విధంగా చట్ట ప్రకారం కాలపరిమితి ముగిసిపోయింది. అందువల్ల ఆ వ్యాజ్యాన్ని నిర్ణీత గడువు ముగిసిపోయిన తర్వాత దాఖలైన వ్యాజ్యంగా పరిగణించి దాన్ని తిరస్కరించాలని న్యాయవాది కోర్టుకు విన్నవించారు.

19 తమ వాదనలను బలం చే కూరేందుకు పిటిషనర్ల తరపున విద్యావంతుడైన న్యాయవాది తీర్పుల సంకలనాన్ని సమర్పించారు.

20 మరోవైపు ప్రతివాది (వాది) తరపు విద్యావంతుడైన న్యాయవాది వాదనలను వినిపిస్తూ వ్యాజ్యం దాఖలు చేయడానికి వ్యాజ్యకారమంటూ ఏదైనా ఉందా లేక చట్టరీత్యా చెల్లుబాటు కాకపోవటం అన్నది ఏమైనా ఉందా అన్న విషయం నిర్ధారించడానికి వ్యాజ్యంలోని అంశాలను మాత్రమే పరిశీలించాల్సిన అవసరముంది తప్ప మారేతర ప్రతాలు కావు. వ్యవహార స్మృతి (సిపిసి) లోని ఆర్డర్ VII రూల్ 11 ప్రకారం విచారణ పరిధికి సంబంధించి వాదనలను వినిపిస్తూ అది వ్యాజ్యకారణాన్ని సూచిస్తుందా లేక చట్టరీత్యా చెల్లుబాటు కాకపోవటమా అనే విషయం తెలియాలంటే వ్యాజ్యంలోని అంశాలు మొత్తంగా పరిశీలించాల్సి ఉంటుందని నివేదించారు. వ్యవహార స్మృతి (సిపిసి)లోని ఆర్డర్ VII రూల్ 11 కింద అధికారం వినియోగించే సందర్భంలో రిటన్ స్టేట్మెంట్ (ప్రతివాద పత్రం) లో గాని లేక వ్యాజ్యం తిరస్కరించాలంటు దాఖలు కాబడిన దరఖాస్తులో గాని ప్రతివాదుల వైఖరి పూర్తిగా అ ప్రధానమైనది. ప్రతివాది తరపున విద్యావంతుడైన న్యాయవాది ఇంకా వాదనలను వినిపిస్తూ ఒకవేళ వాస్తవంగా స్వాధీనం చేయకపోయినా, మహమ్మదీయుల సభ్యులు ప్రార్ధనలు చేసుకోవడానికి అనుమతించబడ్డారన్న వాస్తవం మాత్రం చాలు వక్ఫ్ సమగ్రమైనదని మరియు ఉపసంహరించారనిదని సూచించడానికి. ఇంకా వాదనలను కొనసాగిస్తూ న్యాయవాది, ఒకసారి గనక వక్ఫ్ ఆస్తి అయితే అది ఎప్పటికీ వక్ఫ్ ఆస్తిగానే ఉండిపోతుంది. అందువల్ల వ్యాజ్యం తిరస్కరించాల్సిందిగా అభ్యర్ధిస్తూ ప్రతివాదులు దాఖలు చేసిన దరఖాస్తును కొట్టివేయడంలో ట్రిబ్యునల్ తీర్పు సమర్ధనియామే కాక చట్ట ప్రకారం

సరైనదేనని విన్నవించారు.ప్రతివాది తరపున విద్యావంతుడైన న్యాయవాది తన వాదనలను బలం చేకూర్చేందుకు ఈ క్రింది తీర్పుల ఆధారంగా తీర్పుల సంకలనాన్ని సమర్పించారు:- 1) స్టేట్ ఆఫ్ ఒరిస్సా వర్సెస్ క్లాక్నర్ (1996)8 యస్.సి.సి.377), 2) పి.వి. గురురాజ్ రెడ్డి వర్సెస్ పి.నీరధారెడ్డి (2015)8 యస్.సి.సి.331, 3) సయ్యద్ మహ్మద్ సలీ వర్సెస్ మహమ్మద్ హనీఫా (1976) 4 యస్.సి.సి.780) మరియు 4) బోర్డ్ ఆఫ్ వక్ఫ్, వెస్ట్ బెంగాల్ వర్సెస్ అనీస్ ఫాతిమా (2010)14 యస్.సి.సి.588.

21 ఇరు పక్షాల విద్యాంవతులైన న్యాయవాదులు నివేదించిన వాదనలను కోర్టు సముచిత రీతిలో పరిశీలనకు స్వీకరించింది.

22 ప్రారంభంలో, వ్యవహార స్మృతి (సిపిసి) లోని ఆర్డర్ VII రూల్ 11 నిబంధనలను వివరిస్తాము.సదరు నిబంధన ఈ క్రింది విధంగా ఉంది:-

> **11. వ్యాజ్యం తిరస్కరణ:-**
>
> ఈ క్రింది సందర్భంలో వ్యాజ్యం తిరస్కరించబడుతుంది:-
>
> ఏ) వ్యాజ్య కారణం వెల్లడించకపోవడం;
>
> బి) వ్యాజ్య విలువ ఆధారంగా కోర్టు ఫీజు లేనప్పుడు మరియు కోర్టు నిర్ధేశించిన గడువు లోపల సదరు వ్యాజ్యం విలువ సరిచేయక, ఆ విధంగా సరిచేయడంలో విఫలమవ్వడం;
>
> సి) వ్యాజ్య పరిహారం సరియైన విలువ కట్టినప్పటికీ, కోర్టు ఫీజు తక్కువగా చెల్లించిన కారణంగా వ్యాజ్యం తిప్పివేసినప్పుడు, మరియు కోర్టు నిర్ధేశించిన గడువు లోపల సరియైన కోర్టు ఫీజును చెల్లించాలని కోర్టు ఆదేశించినప్పటికీ, వాది ఆ ప్రకారం చెల్లించకపోవడం;

డి) వ్యాజ్యంలోని అంశాలను పరిశీలించినప్పుడు వ్యాజ్యం చట్టరీత్యా చెల్లు బాటు కాకపోవడం ;

ఈ) వ్యాజ్యం ప్రతులు రేందు దాఖలు చేయని సందర్భం;

ఎఫ్) వాది రూల్ 9 నిబంధనలను అమలు పరచడంలో విఫలం అయిన సందర్భం"

అయితే, వ్యాజ్యం విలువను సరిచేయటానికి గాని లేక అవసరమైన కోర్టు ఫీజు చెల్లించడానికి ఇవ్వబడిన నిర్ధిష్టమైన వ్యవధిని కోర్టు పొడిగించరాదు, కోర్టు నమోదు చేయాల్సిన కారణాల వలన, నిర్ధిష్టంగా పేర్కొంటూ, కోర్టు ఏ కారణం చేతనైనా వాది వ్యాజ్యం విలువను సరిచేయడానికి నిరోధించబడ్డాడని మరియు అవసరమైన కోర్టు ఫీజు చెల్లించి సరియైన స్టాంపు పేపర్లు దాఖలు చేయడానికి, సందర్భానుసారంగా కోర్టు నిర్ధేశించిన సమయంలోగా మరియు అలాంటి సమయాన్ని పొడిగించాల్సిరావడం నిరాకరించడం వల్ల వాదికి తీవ్రమైన అన్యాయం కలుగుతుందని భావించిన పక్షంలో.

23 ప్రస్తుత కేసును సంబంధించినంత పిటిషనర్లు వ్యాజ్యం తిరస్కరించాల్సిందిగా అభ్యర్ధిస్తూ వ్యవహార స్మృతి (సిపిసి)లోని ఆర్డర్ VII రూల్ 11లోని క్లాజులు (ఎ) మరియు (డి) కింద పిటిషన్ దాఖలు చేశారు.

24 పైనున్న విషయాల వల్ల, వ్యాజ్యం గనక వ్యాజ్య కారణాన్ని పేర్కొనక లేకపోయినట్లయితే, (క్లాజ్(ఎ) సదరు వ్యాజ్యన్ని తిరస్కరించవచ్చు; వ్యాజ్యంలోని అంశాలను బట్టి చూస్తే వ్యాజ్యం చట్టరీత్యా చెల్లుబాటు కాని కారణం వల్ల (క్లాజు(డి)) కూడా వ్యాజ్యాన్ని తిరస్కరించవచ్చు.

25 పివి. గురురాజ్ రెడ్డి కేసులో (పైన 4లో ఉటకించిన) సుప్రీం కోర్టు వ్యవహార స్మృతి (సిపిసి)లోని ఆర్డర్ VII రూల్ 11 నిబంధనలను ప్రస్తావించింది.వ్యవహార స్మృతి (సిపిసి)లోని సదరు నిబంధనల క్రింద సివిల్ వ్యాజ్యం మొగ్గలోనే త్రుంచి వేయడానికి, కోర్టుకు సంక్రమించిన ప్రబల అధికారం అని పేర్కొంటూ వ్యవహార స్మృతి (సిపిసి)లోని ఆర్డర్ VII రూల్ 11 ప్రకారం కోర్టు అధికారం వినియోగిం చడానికి ముందు ఉన్న షరతులు కఠినమైనవి అని పేర్కొంది. వ్యాజ్య కారణం లేక వ్యాజ్యం చట్టరీత్యా చెల్లుబాటు కాకపోవడమన్నదేదైనా ఉందా అన్న విషయం తెలుసుకోవాలంటే వ్యాజ్యంలోని అంశాలను మాత్రమే మొత్తంగా చదవాల్సి ఉంటుంది.వ్యవహార స్మృతి (సిపిసి) లోని ఆర్డర్ VII రూల్ 11 ప్రకారం అధికారం వినియోగించే సందర్భంలో రిటెన్ స్టేట్ మెంట్ (ప్రతివాద పత్రం)లో గాని లేక వ్యాజ్యం తిరస్కరించేందుకు దాఖలైన దరఖాస్తులో గాని ప్రతివాదుల వైఖరి పూర్తిగా అ ప్రధానమైనది. ఒకవేళ వ్యాజ్యంలో పేర్కొన్న అంశాలు చూసినంతనే వ్యాజ్య కారణం గాని లేక ఒకసారి పఠించ గానే వ్యాజ్యం చట్ట రీత్యా చెల్లుబాటు కాకపోవటానికి కారణం కనిపిస్తే వ్యాజ్యం తిరస్కరించవచ్చు. మిగతా సందర్భాలన్నింటిలో క్లెయిమును ట్రయల్ సమయంలో నిర్ధారించవచ్చు.

26 వ్యాజ్యంలోని అంశాలను పేర్కొనే ముందు, చట్టంలోని సంబంధిత నిబంధనలను కొన్నింటిని ఇక్కడ పేర్కొనడం అవసరం.

27 వక్ఫ్ చట్టం,1995 (ఇందులో ఇప్పటికే 'చట్టం' అని క్లుప్తంగాపైన పేర్కొనడం జరిగింది) – వక్ఫ్ (ఔకాఫ్ అనే పదానికి ప్రత్యామ్నాయంగా) ఇంకా దానికి సంబంధించిన విషయాలు లేక దానితో అనుసంధానించబడిన వాటి ప్రయోజనాల

నిమిత్తం చట్టంగా రూపొందించబడింది. సెక్షన్ 3 (ఆర్)లో వక్ఫ్ ఈ క్రింది నిర్వహించబడింది:

'వక్ఫ్' అంటే మహమ్మదీయ ధర్మశాస్త్రం ద్వారా పవిత్రమైనది మతపరమైనది లేదా ధార్మికమైనదిగా గుర్తించబడి ఏదైనా ప్రయోజనం నిమిత్తం చరాస్తి లేదా స్థిరాస్తిని శాశ్వతంగా అంకితం చేయడం; ఇందులో ఇంకా చేర్చబడినవి:-

(i) ఒక 'ఉపయోక్త వక్ఫ్' కేవలం ప్రయోజనం నిలిపివేసినంత మాత్రాన సదరు ప్రయోజనం నిలిపి వేసిన కాలంతో సంబంధం లేకుండా వక్ఫ్ ప్రయోజనం నిలిచి పోయిన కారణంగా మాత్రమే వక్ఫ్ గా నిలిచిపోదు.

(i) షెడ్యూల్ పట్టి, షమలత్ దేహ్, జుమ్లా మల్కన్ లేదా రెవెన్యూ రికార్డులో నమోదు చేయబడిన ఇతర పేరుతో;

(iii) మహమ్మదీయ ధర్మశాస్త్రం ద్వారా పవిత్రమైన, మతపరమైన లేదా ధార్మికమైనదిగా గుర్తించబడిన ఏదైనా ప్రయోజనం కోసం మష్రుత్-ఉల్- ఖద్మత్ తో సహ గ్రాంట్లు'; మరియు

(iv) మహమ్మదీయ ధర్మశాస్త్రం ద్వారా ధర్మబద్ధమైన, మతపరమైన లేదా ధార్మికమైనదిగా గుర్తించబడిన ఏదైనా ప్రయోజనంకోసం ఆస్తి ఎంత మేరకు అంకితం చేయబడిందో, వాద సత్వ రేఖ విఫలమైనప్పుడు, వక్ఫ్ యొక్క ఆదాయం, విద్య, అభివృద్ధి కోసం ఖర్చు చేయబడుతుంది, సమక్షేమం మరియు మహమ్మదీయ ధర్మశాస్త్రం ద్వారా గుర్తించబడిన ఇతర ప్రయోనాలు మరియు వక్ఫ్-అలాల్-జౌలాద్ మరియు 'వాకీఫ్' అంటే

అలాంటి అంకిత భావం ఉన్న వ్యక్తి".

28 ఆ ప్రకారంగా 'వక్ఫ్' అంటెడ్ మహమ్మదీయ ధర్మశాస్త్రం ద్వారా ధర్మబద్ధమైన, మతపరమైన లేదా స్వచ్ఛంద సంస్థగా గుర్తించబడిన ఏదైనా ప్రయోజనం కోసం చరాస్తి లేదా స్థిరాస్థి ఉన్న వ్యక్తి శాశ్వత అంకిత భావం మరియు 'ఉపయోక్త వక్ఫ్ గా ఉపయోగకరంగా ఉండడం.

29 ఈ దశలో, యస్. మాణిక్యరెడ్డి వర్సెస్ ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఆఫ్ **బోర్డు** (2014(5) ఎ యల్ డి 35) **కేసులో ఈ కోర్టులోని** సింగిల్ బెంచ్ 'వక్ఫ్' నిర్వచనంఉదహరించింది మరియు, ఆ తర్వాత, 'వక్ఫ్' అంకిత భావంతో ఉపయుక్తమైనదన్న భావనతో సృష్టించబడుతుందని మరియు ఆ విధంగా వక్ఫ్ ను సృష్టించడానికి ఎలాంటి దస్తావేజు అవసరం లేదని వ్యాఖ్యానించింది.

30 ప్రతివాదుల తరపున విద్యావంతుడైన న్యాయవాది వాదనలను కొనసాగిస్తూ పైన నిర్వహించబడిన విధంగా ఒకసారి గనక వక్ఫ్ ప్రారంభమయితే రాబోయే అన్ని సమయాల్లోనూ కొనసాగుతుందని విన్నవించారు.

31 చట్టంలోని సెక్షన్-4 వక్ఫ్ ను కమిషనర్ సర్వే చేయడం మరియు రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక సమర్పించడం గురించి వ్యవహరిస్తుంది. దీనికి అనుగుణంగా సెక్షన్ 5 కింద రాష్ట్ర ప్రభుత్వం వక్ఫ్ జాబితాను అధికారిక గెజిట్ లో ప్రచురిస్తుంది. చట్టంలోని సెక్షన్-6 ప్రకారం, వక్ఫ్ జాబితాలోని వక్ఫ్ ఆస్తిగా పేర్కొనబడిన ఒక నిర్దిష్ట ఆస్తి వక్ఫ్ ఆస్తియా కదా లేక ఏ వ్యక్తి అయినా విభేదించడం వంటి ప్రశ్నలు గనక లేవనెత్తలని భావించినట్లయితే సదరు ప్రశ్నకు సమాధానం

వెలువరించాల్సిందిగా అభ్యర్థిస్తూ అధికార పరిధిలోని ట్రిబ్యునల్ వ్యాజ్యం దాఖలు చేయవచ్చు మరియు సదరు విషయంలో ఆ ట్రిబ్యునల్ నిర్ణయమే అంతిమ నిర్ణయంగా ఉంటుంది. మొదటి నిబంధన ప్రకారం వక్ఫ్ జాబితాను ప్రచురించిన తేదీకి ఒక సంవత్సరపు గడుపు ముగిసిపోతే అలాంటి వ్యాజ్యన్ని ట్రిబ్యునల్ ఆమోదించకూడదు.

32 చట్టంలోని సెక్షన్ 83 ట్రిబ్యునల్ వగైరాల ఏర్పాటు విషయమై వ్యవహరిస్తుంది. సబ్ సెక్షన్ (1) ప్రకారం, వక్ఫ్ ఆస్తికి సంబంధించి ఏదైనా వివాదం, ప్రశ్న లేదా ఇతరమైన విషయాలను నిర్ణయించడానికి, కిరాయిదారుడిని ఖాళీ చేయించడం లేక సదరు ఆస్తికి సంబంధించిన కౌలు దాత మరియు కౌలుదారుల హక్కులు మరియు బాధ్యతలు చట్ట ప్రకారం నిర్ణాయించడం, మరియు అలాంటి ట్రిబ్యునళ్ల స్థానిక పరిమితులు మరియు అధికారం పరిధి నిర్ణయించడం.

33 పైన పేర్కొన్నబడిన వాటిని గమనించిన తర్వాత, ఇక ఇప్పుడు వ్యాజ్యానికి సంబందించిన చర్చ చాలా అవసరం. పదమూడు ఏళ్ల క్రితం మహమూద్ హబీబ్ అపార్ట్ మెంట్స్ పేరు గల భావన సముదాయపు అధినేత (డెవలపర్) షెడ్యూల్ మసీదును అపార్ట్ మెంటులోని నివాసితులతో పాటు చుట్టు ప్రక్కల ఉండే ముసల్లీలు ప్రార్ధనలు చేసుకోవడానికి వీలుగా స్థాపించాడని వ్యాజ్యంలోని పేరా నెంబరు.5లో వివరించబడింది. పేరా నెంబరు 7లో షెడ్యూల్ మసీదులో ప్రతిరోజు అయిదు పూటలా నమాజుల ఆచరించడానికి ఇంకా ఇతర ఆధ్యాత్మిక, ధార్మిక ఉపయుక్త కార్యక్రమాలు నిర్వార్తించడానికి నియమిత ఇమామ్ మరియు పేషిమామ్ (మహమ్మదీయుల పురోహితులు) ఉన్నారని పేర్కొనారు.అందువల్ల షెడ్యూల్ మసీదు చట్టంలోని సెక్షన్-3 (ఆర్)లో నిర్వచించినారు. విధంగా 'ఉపయోక్త వక్ఫ్' అని నివేదించారు. వ్యాజ్యంలోని 11వ పెరాలో ఇటీవల ప్రతివాదులు వాది మరియు ఇతర ముసల్లీలు షెడ్యూలు మసీదులోకి స్వేచ్ఛగా రాకపోకలు సాగించేందుకు వీలు లేకుండా

అనవసరమైన అడ్డంకులు సృష్టిస్తూ ఆటంకాలు ఏర్పరుస్తున్నారని వివరించారు. ఈ విషయాలు వ్యాజ్యంలోని 12 మరియు 15 పేరాలలో పునరుద్ఘాటించబడింది. ఇంకా వ్యాజ్యంలోని 19వ పేరాలో వాది 24-06-2021న ప్రతివాదుల పైన ప్రథమ సమాచారం దాఖలు చేయడానికి వెళ్లాడు. అయితే విషయం సున్నితమైనది మరియు స్వభావరీత్యా సివిల్ కు చెందినది కావడంతో పోలీసులు దాన్ని స్వీకరించలేదని వివరించారు.

34 పై పేరాలలో పేర్కొన్న వ్యాజ్యంలోని అంశాలను మొత్తం మీద గనక పరిశీలించినట్లయితే, వ్యాజ్యం వేయడానికి గల వ్యాజ్య కారణం గాని లేక వ్యాజ్యం చట్టరీత్యా చెల్లుబాటు కాకపోవడమన్నది చెప్పడానికి లేదు.

35 మీదనూరి శ్రీ రామ చంద్రమూర్తి (పైన ఉటంకించబడింది) కేసులో సుప్రీం కోర్టు వెలువరించిన తీర్పును వాదులు **ఆధారంగా చేసుకుని ఆస్తిని 'ఉపయోక్త వక్ఫ్'గా** పరిగణించబడటానికి సదరు ఆస్తి ఆ విధంగా అనాదిగా ఉపయుక్తంగా ఉండాలన్న నిబంధన ఈ కేసుకు ఏ విధంగానూ తోడ్పడదని అంతే గాక సుప్రీం కోర్టు తీర్పు ఆ సంబంధిత కేసులో, వాస్తవికంగా చెప్పాలంటే, ఓ విలక్షణమైన తీర్పు అని విన్నవించారు.

36 మదనూరి **శ్రీరామ చంద్రమూర్తి (పైన ఉటంకించబడింది) కేసులో** వాది విక్రయ దస్తావేజును సవాలు చేశాడు, కొనుగోలు చేసినట్టు వ్యాజ్యంలో చెప్పబడిన ఆస్తి వక్ఫ్ ఆస్తి అన్న విషయాన్ని ఆధారంగా చేసుకుని వాది విక్రయ దస్తావేజు సవాలు చేస్తాడు. అందువల్ల, విక్రయ దస్తావేజు ఎలాంటి అధికారం, హక్కు, లేక ప్రమేయం ప్రతివాదులకు సంక్రమింపజేయదు.ప్రసక్తిలో ఉన్న ఆస్తి చట్టంలోని సెక్షన్ 5 కింద గెజిట్ నోటిఫికేషన్ లో స్థానం కల్పించబడలేదు అని సుప్రీం కోర్టు గుర్తించినది. ఇదే విధంగా

చెప్పాలంటే ప్రసక్తిలో ఉన్న వక్ఫ్ ఆస్తిగా అధికారిక గెజిట్ లో నోటిఫై కాలేదు. ఆ విధంగా గెజిట్ లో చేర్చబడలేదన్న విషయాన్ని వక్ఫ్ బోర్డుతో సహ ఎవ్వరూ కూడా ప్రశ్నించలేదు. ఇలాంటి పరిస్థితుల్లోనే వ్యాజ్యంలోని వివరాలలో వ్యాజ్య కారణం స్పష్టపరచడం జరగలేదని సుప్రీం కోర్టు అభిప్రాయ పడింది.ఈ దావా స్పష్టంగా విశిష్టత లేనిదని, మరియు క్షోభ కలిగించేదిగా ఉందని గుర్తించబడినది.తదనుసారం, వక్ఫ్ ట్రిబ్యునల్ వ్యాఖ్యాన్ని తిరస్కరిస్తూ జారీ చేసిన ఉత్తర్వులు సమర్ధనియమే.

37 ఆ విధంగా, స్పష్టమైన రీతిలో, పై కేసులోని అంశాలు ప్రస్తుత కేసులోని వాస్తవాలకు వర్తించవు.

38 ఇంతేకాకుండా, చట్టంలోని సెక్షన్ 3 (ఆర్) (ఐ)లో 'ఉపయోక్త వక్ఫ్' నిర్వచన వ్యక్తీకరణ మాత్రమే కాకుండా అది అనాదిగా ఉపయుక్తమైనదిగా సూచించేందుకు నిర్వచనా పూరక అంగీకారంగా ఏ పదము లేదు కాబట్టి కోర్టు, చట్టం నిర్వచించిన నిబంధననుసరించి పరిమితం గానే ఉండాలి లేదా పరిమితం కాబడాలి.

39 పైన పేర్కొన్న వాస్తవాల దృష్ట్యా 28-07-2021న ట్రిబ్యునల్ వెలువరించిన ఉత్తర్వులలో పొరపాటు గాని తప్పిదం గాని లేదని ఈ కోర్టు భావించడమైనది. పర్యవసానంగా, ట్రిబ్యునల్ ఉత్తర్వుల్లో జోక్యం చేసుకోవడానికి ఎలాంటి సహేతుకమైన కారణాలు లేవు.ఏదేమైనా, ఈ ఉత్తర్వులలో పేర్కొన్న విచారణలు వ్యాజ్యం తిరస్కరించడానికి ఎలాంటి ఆధారమైనా ఉందా లేదా అన్న విషయానికి మాత్రమే పరిమితం కాబడిందని స్పష్టికరించడమైనది. ప్రత్యర్థి వివాదంశాల యోగ్యతపై విచారణ సమయంలో ట్రిబ్యునల్ వాటిని పరిశీలన చేస్తుంది తప్ప వాటిని ప్రత్యర్థి వివాదాల యొక్క యోగ్యతపై వ్యక్తీకరించినట్టుగా అంవాయించడానికి లేదు.ట్రయల్ సమయంలో

ముందుకు సాగే క్రమంలో అన్ని అభ్యంతరాలు కక్షిదారులకు అందుబాటులో ఉంటాయి.

40 పైన ఉదహరించిన కారణాల దృష్ట్యా సివిల్ రివిజన్ పిటిషన్ కొట్టి వేయడమైనది. ఖర్చుల ఉత్తర్వులు లేవు. ఈ రివిజనులో దాఖలు కాబడ్డ పిటిషనులు ఏమైనా మిగిలి ఉంటే వాటిని కొట్టివేయడమైనది .

ఉజ్జల్ భుయాన్, న్యాయమూర్తి

తేదీః 21.12.2021